ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 14 నవంబరు , 2025 | పేజీలు : 06




కొనుగోళ్ల విషయంలో జాప్యం చేయొద్దు

# బిసి బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చే వరకూ ఉద్యమం

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చే వరకు ఉద్యమం ఆగదు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో, ప్రిన్స్ చౌరస్తా వద్ద జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రం వద్ద ఉన్న బీసీ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేదాక బీసీల రిజర్వేషన్ ఉద్యమం ఆపేది లేదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రతిపక్షాలను అవసరమైతే ఢిల్లీకి తీసుకెళ్తామని, అవసరమైతే ఢిల్లీలో పెద్ద ఎత్తున పోరాటంతో వేలాది బీసీలను తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు మన బీసీల పోరాటం ఆగొద్దని, దీక్షకు విచ్చేసిన బీసీ కుల సంఘాల నాయకులకు, వివిధ పార్టీల నుండి వచ్చిన బీసీ ప్రతినిధులకు ఆయన, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమమలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు గొట్టిపాముల బాబురావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఓవైసీ చిస్తీ, మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీ నారాయణ గౌడ్, బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరి అశోక్, కాంగ్రెస్ పార్టీ పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, బిజెపి నాయకులు సుర్వి శ్రీనివాస్ గౌడ్ , బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వెంకటేష్ గౌడ్, హరినాథ్, మల్లేష్ కుకుదువు కృష్ణ, చంద్రశేఖర్ రెడ్డి, జూకంటి రవి, సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు సబన్ కారు వెంకటేష్, యాదగిరిగుట మండల అధ్యక్షుడు అశోక చారి, దళిత సంఘాల రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐకి వందేళ్లు పూర్తి

**ప్రజాపక్షం/మోటకొండూరు :** 1925 డిశంబర్ 26న భారత దేశ గడ్డ పై ఆవిర్భవించిన సిపిఐ పార్టీకి వందేళ్ళు పూర్తి అవుతున్నాయని, డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, అబిమానులు, ప్రజలు వేలాదిగా తరలి రావాలని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన గురువారం మోటకొండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ 1924 డిశంబర్ 24న కాన్పూర్‌లో ఆవిర్బవించిన సిపిఐ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తొలిత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అని అన్నారు. కామ్రేడ్ బోడిగే సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాదెగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, మండల కార్యవర్గ సభ్యులు మంచాల రాదమ్మ, బోళ్ల శీను ,మండల కౌన్సిల్ సభ్యులు సూదగాని వెంకన్న, పల్లె శీను, సూర్యనారాయణ, షేక్ శేంషుద్దీన్, రాంరెడ్డి, గువ్వ వెంకన్న, పల్లె శీను, నాగా చారి, బొంగు బిక్షం, నల్ల బిక్షం పాల్గొన్నారు.




# ప్రమాదకరంగా కల్మలచెరువు





**ప్రజాపక్షం/గరిడేపల్లి :** మండల కేంద్రమైన గరిడేపల్లి నుంచి కల్మలచెరువు మీదుగా అలింగాపూర్ వరకు నిర్మించిన రోడ్డు అధికారుల నిర్లక్ష్యానికి గురవుతుందని గరిడేపల్లి మాజీ సర్పంచ్ బండ పుల్లారెడ్డి, బండ చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. గురువారం గరిడేపల్లిలో వారు విలేకరులతో మాట్లాడుతూ రూ.30 కోట్ల నిధులతో నిర్మించిన గరిడేపల్లి అలింగాపూర్ రోడ్డు నిర్మాణం ప్రారంభంలోనే అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో ప్రారంభమైన ఈ రోడ్డు మొదట్లోనే ఎడమవైపు కల్వర్టు విస్తరణ విషయంలో, బెల్ మౌత్ నిర్మాణ విషయంలో అవకతవకలు, అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. ఇట్టి విషయమై రోడ్డు ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఈ విషయంపై పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మంత్రికి ఫిర్యాదు చేసిన సమయంలో సంబంధిత అధికారి అక్కడ లేకుండా వెళ్ళిపోయారని అన్నారు. ఈ విషయంపై మరొక సారి నేరుగా మంత్రిని కలిసి జరిగిన అవకతవకలపై వివరిస్తామని తెలిపారు. మంత్రి అభివృద్ధి విషయంలో రాజీలేకుండా ఈ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.30 కోట్లు మంజూరు చేయించారని, అధికారులు మాత్రం లాలూచీపడి రోడ్డు ఎడమవైపు విస్తరణలో అవకతవకలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్‌కు ఈ రోడ్డు విషయంపై వివరాలు తెలుసుకోవాలని మంత్రి ఆదేశించినప్పటికి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఒత్తిడిలకు లొంగకుండా రోడ్డుకు ఇరువైపులా ఒకే విధంగా నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే ఈ రోడ్డు నిర్మాణంపై న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఆయిల్ పామ్ పంటతో అధిక లాభాలు

## రైతులు సాగుచేసేలా చూడాలి

## జిల్లాలో ఇప్పటికే 5,560 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు : కలెక్టర్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** అధిక లాభాలు చేకూర్చే ఆయిల్ ఫామ్ పంటను రైతులు సాగు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లాలోని పిఏసిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ అధికారులతో ఆయిల్ ఫామ్ సాగుపై సమావేశం నిర్వహించారు. భారతదేశం మలేషియా, ఇండోనేషియా, ఆగ్నేషియా వంటి దేశాల నుండి లక్ష కోట్లు ఖర్చుపెట్టి ఏడీబుల్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాలలోని భూములు ఆయిల్ ఫామ్‌కు సానుకూలంగా ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వం 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేయాలనే లక్ష్యంగా ఎంచుకొని ముందుకెళ్తుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 5560 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడం జరిగిందని వివరించారు. 2025/26 సంవత్సరానికి 3000 ఎకరాలు లక్ష్యంగా ఎంచుకోగా, 2011 ఎకరాలను గుర్తించి, 1139 ఎకరాలకు సబ్సిడి మంజూరు చేయగా 696 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కలను నాటడం పూర్తి అయిందని స్పష్టం చేశారు. వరిలాంటి సాంప్రదాయ పంటల నుండి అధిక లాభాలను చేకూర్చే ప్రత్యామ్నాయ వాణిజ్య పంటల వైపు రైతులను మళ్ళించేందుకు ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకి ఎకరానికి రూ.50,918 సబ్సిడి ద్వారా అందిస్తుందన్నారు. ఒక్కసారి మొక్క నాటితే మూడు నుంచి నాలుగు సంవత్సరాల నుండే పంట దిగుబడి వస్తుందని, అలాగే అంతరపంటగా కూరగాయలు, పూలు, కంది, పెసర లాంటి పంటలు సాగు చేసి లాభాలు పొందవచ్చని తెలిపారు. తక్కువ శ్రమతో, తక్కువ నీటి వనరులతో, ఎక్కువ కాలం లాభాలు చేకూర్చే ఆయిల్ ఫామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులకు క్షేత్రస్థాయిలో ఆయిల్ ఫామ్ తోటలకు తీసుకొని వెళ్లి అక్కడ రైతులకు సాగుకు అయ్యే ఖర్చు, శ్రమ, వచ్చే లాభాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సంవత్సరం నుండి ప్రతి సహకార సొసైటీ పరిధిలో వెయ్యి ఎకరాల చొప్పున 47 వేల ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసేలా రైతులను అవగాహన పరచాలని సొసైటీ అధ్యక్షులకు, కార్యదర్శులకు సూచించారు. రైతులు పండించిన పంటను నిలువ చేసేందుకు స్థలం ఉన్న పిఏసిఎస్‌లు నాబార్డ్ ద్వారా రుణాలు తీసుకొని గోదాములు, షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించుకొని వాటిని అద్దె ప్రాతిపదికన లీజుకు ఇచ్చి రుణాలు చెల్లించుకోవాలన్నారు. తదుపరి హార్టికల్చర్ టెక్నికల్ అధికారి మహేష్ పిపిటి ద్వారా ఆయిల్ ఫామ్ సాగుకి సంబంధించిన అంశాలను వివరించారు. ఈ సమావేశానికి జిల్లా సహకార అధికారి ప్రవీణ్, ఉద్యానవన అధికారి నాగయ్య, వ్యవసాయ అధికారి నివేదిత, నాబార్డ్ డిడిఎం వినయ్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య, పిఏసిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## సాయిమందిరంలో అన్నదానం

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలోని సాయిమందిరంలో దేవాలయ చైర్మన్ నలపాటి నరసింహారావు ఆధ్వర్యంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాటినిడి శ్రీనివాసరావు సుజాత దంపతులు అన్నదానం నిర్వహించగా, హేమశ్రీ ఇంజనీరింగ్‌లో అసాధారణ ప్రతిభను కనబరిచి రెండు బంగారు పతాకలను దక్కించుకోవడంతో ఆమెను ఆలయ కమిటి చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారావు, శరభయ్య, ఆదినారాయణ, రామారావు, కొత్త గురవయ్య, పాపారావు, అర్చకులు సాయిశర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా గురువారం పెన్‌పహాడ్ మండల కేంద్రంతోపాటు, అనాజీపురం గ్రామంలో సహాయ సంచాలకుల వారు ఆకస్మికంగా సందర్శించారు. మండలంలోని ప్రతి పశువుకి టీకాలతోపాటు చెవిపోగులు వేసి నవంబర్ 14 నాటికి ఆన్‌లైన్‌తో సహా పూర్తి చేయాలని సూచించారు. వారి వెంట మండల పశువైద్య అధికారులు డాక్టర్ వెంకన్న సిబ్బంది సత్తార్, రవి, గోపాల మిత్రలు అలీ, సైదులు, నగేష్, సైదులు, వెంకన్న రైతులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం మండల కేంద్రానికి చెందిన వడ్త్య నవీన్ శ్వేత దంపతులు అయ్యప్ప స్వామి దీక్ష తీసుకున్న స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆ పుణ్య దంపతులను అయ్యప్పస్వాములు శాలువాలతో ఘనంగా సన్మానించి, ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో గురుస్వామి చిట్టేడి ప్రభాకర్‌రెడ్డి, బూడిద శ్రీనివాస్‌స్వామి, బోడ అశోక్‌స్వామి, బత్తుల విజయ్ స్వామి, నర్సింహాస్వామి, ఇమ్మడి రమేష్‌స్వామి, వర్కాల పాండుస్వామి, జంగయ్యస్వామి, సత్తయ్య స్వామి, వెంకట్‌రెడ్డిస్వామి పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా జల కుమారి

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల తహశీల్దార్‌గా గురువారం జలకుమారి బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు తుర్కపల్లి తహసీల్దార్ గా పనిచేసిన దేశ్య నాయక్ జిల్లా కలెక్టరేట్‌కు బదిలీపై వెళ్లారు. తుర్కపల్లి మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించి, మండల ప్రజలకు అందుబాటులో ఉంటామని ఎమ్మార్వో జలకుమారి తెలిపారు.

## బాధితులకు ధైర్యం కల్పించడమే లక్ష్యం




**ప్రజాపక్షం/సూర్యాపేట :** వేధింపులకు, దాడులకు గురవుతున్న బాలలకు, మహిళలకు నైతికపరమైన, సామాజికపరమైన భద్రత, బరోసా, ధైర్యం కల్పించడమే జిల్లా షీ టీమ్స్, పోలీస్ బరోసా సెంటర్స్ లక్ష్యమని జిల్లా ఎస్‌పి కె నరసింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి వెంట గల పోలీస్ మహిళా బరోసా సెంటర్, జిల్లా షీ టీమ్స్ కార్యాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. మహిళా, పిల్లల రక్షణ చట్టాలు, శిక్షల అమలు గురించి ప్రజలకు వివరించాలని సిబ్బందికి సూచించారు. తీసుకుంటున్న చర్యలు, కౌన్సిలింగ్ నిర్వహణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. వేధింపులు, అత్యాచారం, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, పిల్లలకు ఒకే చోట న్యాయపరమైన, వైద్యపరమైన సదుపాయాలు, సామాజిక భద్రత, నైతిక భద్రత, మానసిక ధైర్యం, అవసరమైన వారికి చదువు ఇలా అన్ని సౌకర్యాలు ఒకేచోట కల్పిస్తూ, బాధితులకు మనోధైర్యం కల్పించే విధంగా రాష్ట్ర పోలీస్ మహిళ అండ్ చెల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జిల్లా బరోసా సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వేధింపులపై ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కోరారు. పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం ద్వారా కేసుల్లో జీవితకాలం శిక్షలు పడుతున్నాయని తెలిపారు. భరోసా సెంటర్, మహిళా ఏఎస్ఐ సైదావి, బరోసా సెంటర్, షీ టీమ్స్ సిబ్బంది ఉన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది



**ప్రజాపక్షం/సూర్యాపేట :** జాతీయ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది ఎంపి, రాజ్యసభ సభ్యులు కెశ్రీ దేవ్ సిన్హాజ్వాల అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకు గాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మైభారత్, ఎన్ఎస్ఎస్ సహకారంతో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సర్దార్ 150 యూనిట్ మార్చ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ యూనిట్ మార్చ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బయలుదేరి పిఎస్ఆర్ సెంటర్ మీదుగా సద్దల చెరువు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ్, డిఎస్‌పి ప్రసన్నకుమార్, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ కృష్ణయ్య, మహబూబాబాద్, యూత్ కోఆర్డినేటర్ రాజేష్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని విద్యుత్ సిఈ బాలస్వామి విద్యుత్ సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంలో పది మండలాలకు చెందిన విద్యుత్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సిబ్బందికి సూచించారు. విద్యుత్ సప్లైలో సమస్యలు ఏర్పడకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యుత్ సంస్థ విధి విధానాలు, రోజు వారి పనులు, బిల్లులు తీసుకున్న ప్రతి వినియోగదారుడు సకాలంలో బిల్లులు చెల్లించేలా అధికారులు ప్రణాళికలు వేసుకొని వసూలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఎస్ఈ వెంకటేశ్వర్లు, దేవరకొండ డిఈ విద్యాసాగర్, ఏడిఈ సైదులు, సాగర్‌రెడ్డి, పది మండలాలకు చెందిన ఏఈలు, జేఈలు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, ఎల్ఎంలు, జేఎల్ఎం, ఏఎల్ఎం, ఆర్టీజన్లు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సమస్యలు పరిష్కరించాలి




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** చేనేత పరిశ్రమలు అభివృద్ధి చేయాలని కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి మారయ్య ప్రభుత్వాన్ని కోరారు. సంస్థాన్ నారాయణపురం తహసీల్దార్ కు వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి మారయ్య మాట్లాడుతూ, చేనేత కార్మికులకు రూ. లక్ష లోపు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని 14 నెలల క్రితం ప్రకటించి ప్రభుత్వం ఇప్పటికీ మాఫీ చేయలేదని తెలిపారు. చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకంలో మగ్గం వేసే వారికి ఏడాదికి రూ.18000, అనుబంధ కార్మికుడికి రూ.6000 చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రకటించి ఇప్పటికీ ఆ పథకాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు పగిడిమర్రి విష్ణు, గంజి వేణు, పొట్టబత్తిని రాజు, సంగిశెట్టి లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.



## గురుకులం ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కంచనపల్లి కస్తూరిభాగాంధీ గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలోని విద్యుత్ సమస్య గురించి ప్రిన్సిపాల్‌తో సమీక్ష నిర్వహించారు. అలాగే క్లాస్ రూమ్‌లను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాపరమైన ప్రగతిని సమీక్షించారు. తదుపరి మంగమ్మ గూడెం గురుకుల పాఠశాలను సందర్శించి ప్రిన్సిపాల్ తో సమీక్ష నిర్వహించారు. తదుపరి మంగమ్మ గూడెంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి త్వరలో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలని, ఎవరికైనా లోన్‌లు అవసరం ఉన్నయెడల ఐకేపీ నుండి లోన్‌లు ఇప్పించాలని అడ్డగూడూర్ ఏపిఎం ను ఆదేశించడం జరిగింది.

## వృద్ధుల చట్టాలపై అవగాహన




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యంపై అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కె నరసింహారావు అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం 2025 వారోత్సవాలలో భాగంగా నవంబర్ 13 (2వ రోజు) గురువారం మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా హాస్పటల్ వైద్యులచే వయో వృద్ధులకు ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బ్రహ్మకుమారిస్ సంస్థ ద్వారా శాంతి, ఆరోగ్యంతోపాటు మనసు, స్వేచ్ఛా యుక్తంగా ఎలా జీవించాలనే పూర్తి వివరణతో అవగాహన గావించారు. 14567 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని అన్నారు. సీనియర్ సిటిజన్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల కమిటి మెంబర్స్, అసోసియేషన్ సభ్యులు విద్య, సాగర్, హమీద్‌ఖాన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పట్టణంలోని 5వ వార్డ్‌లో ప్రజలకు గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర సమస్యగా ఉన్న డ్రేనేజి వ్యవస్థని ఏర్పాటు చెయ్యాలని కోరు తూ గురువారం ఆ వార్డు ప్రజలు మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించారు. డ్రైనేజి నిండి బురద కుంటగా మారి దుర్వాసన, దోమలకు నిలయాలుగా అనేక రోగాలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తు డ్రైనేజీ బురద కుంటని వెంటనే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. డ్రైనేజి వ్యవస్థకి శాశ్వత పరిస్కారం చూపించాలని తక్షణమే పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ను కోరారు. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ తొందర్లోనే ఈ సమస్యని పరిష్కారం చేస్తాము అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, చేరిపెల్లి అమర్నాథ్ వల్లాల రమేష్, సిరిమల్లె వెంకటేష్, మంచికట్ల రామసామి, గుండేటి వెంకటేశం, వేముల పరమేష పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూర్ మండలంలోని ఆరెగూడెంలో పులె మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితమ్మ తరుపున 50 కిలోల బియ్యంను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరేగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్, ఉపాధ్యక్షులు పేరబోయిన చంద్రయ్య, కార్యదర్శి బొల్ల వెంకటేష్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కొల్లూరి అంజనేయులు పాల్గొన్నారు.

## చండూరు తహసీల్దార్‌గా రమాకాంత్ శర్మ



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మండల నూతన తహసీల్దార్‌గా కె. రమాకాంత్ శర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. చింతపల్లి మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఇంచార్జీ తహసీల్ధార్‌గా ఉన్న చంద్రశేఖర్ నేటి నుంచి డిప్యూటీ తహసీల్ధార్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. నూతన తహసీల్ధార్ రమాకాంత్ మాట్లాడుతూ మండలంలో ఉన్న భూసమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని తెలిపారు.

## కాళోజీని స్ఫూర్తిగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం, తెలుగు భాష బలోపేతం కోసం కాళోజీ నిరాయణరావు చేసిన కృషి నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సామాజికవేత్త డాక్టర్ రాజు, మరో గ్రంధాలయం ఉద్యమకర్త కస్తూరి ప్రభాకర్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ్‌నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీయాదవ్‌లు అన్నారు. గురువారం కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడలోని గ్రంధాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో కుమ్మరికుంట్ల సుధాకర్, లవన్, క్రాంతి, వెంకటేష్, నాగార్జున, అఖిల్, రాంబాబు, సూర్య, నాగరాజు, పవన్, మధు, విజయలక్ష్మి , మమత, గాయత్రి, చందన, సునీత తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నివారణ టీకాలు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ దామచర్ల శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో మండల వ్యాప్తంగా పశువైద్య సిబ్బంది కొరత ఉన్నా కోదాడ, అనంతగిరి మండల పశువైద్య సిబ్బందితో దొండపాడు, గాంధీనగర్ తండలో ఉన్న సుమారు 1200 పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు వేయించారు. గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. నాటుకోళ్ళ పెంపకంలో పోషణ ఖర్చులు తగ్గించి, లాభదాయకంగా ఎలా ఉండాలో మెళుకువలు, రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు డాక్టర్ భూక్య మధు, పశువైద్య సిబ్బంది శేషగిరి, సాయికృష్ణ, చిరంజీవి, శ్రీను, శరత్, హుస్సేన్, ప్రసాద్ పాల్గొన్నారు.

# కూలీల ఆటో బోల్తా :14 మందికి గాయాలు

### ఒకరి పరిస్థితి విషమం





**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా ఉమ్మడి చందంపేట మండలం నేరేడుగొమ్ము మండలం బుగ్గ తండా వద్ద గురువారం ఉదయం 9 గంటల సమయంలో పత్తి కూలీలతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పిఏపల్లి మండలం పెద్దగుమ్మడం గ్రామానికి చెందిన 16 మంది పత్తి కూలీ కోసం కాచరాజుపల్లి గ్రామానికి వెళుతుండగా బుగ్గ తండా వద్ద ఘాట్ రోడ్డులో కూలీలు ప్రయాణిస్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న 14 మందికి గాయాలు కాగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉందని క్షతగాత్రులను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స అందిస్తున్నట్లు నేరేడుగొమ్ము ఎస్ఐ నాగేంద్రబాబు తెలిపారు. అనంతరం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను డిండి సిఐ బీసన్న పరామర్శించి మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను ఎక్కించుకుంటే ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాదానికి కారణమైన ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# అర్హత లేని మైనర్లు బైక్ నడిపితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/హాలియా:** డ్రైవింగ్ పై అవగాహన లేని మైనర్లకు బైకులు ఇచ్చి ప్రోత్సహించే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హాలియా ఎస్ఐ బండి సాయి ప్రశాంత్ హెచ్చరించారు. జిల్లా ఎస్‌పి శరత చంద్ర పవార్ ఆదేశాల అనుసారం గురువారం హాలియాలో మైనర్లు అర్హత లేకుండా బైకులు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నందున వారికి అవగాహన కల్పించేందుకు స్పెషల్ డ్రైవ్ హాలియా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ చేస్తున్న పదిమంది మైనర్ల బైకులను సీజ్ చేశారు. అనంతరం ఎస్సై సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ఎటువంటి డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులు అర్హత లేకుండా మైనర్లు బైకులు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని చెప్పారు. బైకులు నడుపుతున్న మైనర్ల మై తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇకపై మైనర్లకు బైకులు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదయ్య, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# నవ సమాజ నిర్మాతలు భావిపౌరులే



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** కుట్రలు, కుతంత్రాలు, హింస, దౌర్జన్యం, నేరాలు ఘోరాలు లేని ప్రజాస్వామ్య బద్ధమైన, శాంతియుత, స్వేచ్ఛపూరిత సమాజ నిర్మాతలు భావిపౌరులైన బాలబాలికలేనని హుజూర్‌నగర్ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీనా అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక ఎండిఆర్ హైస్కూల్ నందు జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాలబాలికల రక్షణ కొరకు వారి హక్కుల కొరకు అనేక రకాలైన చట్టాలు అమలులో ఉన్నాయని బాలబాలికల హక్కులకు భంగం కలిగించే వారు శిక్షార్హులున్నారు. బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా, మైనర్ బాలబాలికలపై ఎటువంటి అఘాయిత్యాలకు పాల్పడినా చట్టప్రకారం కఠినమైన శిక్షలు ఎదుర్కోవల్సి ఉంటుందని హెచ్చరించారు. చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, భూక్య నాగేశ్వరరావు, షేక్ సైదుహుస్సేన్‌లు వివిధ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి, న్యాయశాఖ, న్యాయసేవ అధికార సంస్థ, పోలీస్, పారా లీగల్ వాలెంటీర్లు పాల్గొన్నారు. అంతకుముందు న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికి శాలువా, బొకె, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు సలహాలు, సూచనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని హుజూర్‌నగర్ సిఐ జి చరమందరాజు అన్నారు. పోలీస్ ప్రజాబరోసా కార్యక్రమంలో భాగంగా గురువారం రోడ్డు భద్రత రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎఫ్‌సిఐ గోదాంలో పనిచేసే హమాలీలకు ఎస్ఐ బండి మోహన్‌బాబుతో కలిసి అవగాహన కల్పించారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కువగా ఎక్కించుకోవద్దని, కూలీలను గూడ్స్ వాహనాలలో ఎక్కించవద్దని, మైనర్స్‌కు వాహనాలు ఇవ్వవద్దన్నారు. వాహనాలు కండిషన్‌లో ఉండాలి, డ్రైవింగ్ లైసెన్స్, అనుమతి పత్రాలు, ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పోలీస్ సిబ్బంది, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.



## ఆంక్షలు లేకుండా పత్తి కొనుగోలు

**ప్రజాపక్షం/మునుగోడు:** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిన సీసీఐ అధికారులు ఎలాంటి ఆంక్షలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురజా రామచంద్రం డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పత్తి తేమ శాతం ఎక్కువ ఉందన్న పేరుతో సిసిఐ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నా రని మండిపడ్డారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కొర్రీలు పెట్టకుండా 20 తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని,పత్తి ఎకరాకు ఏడు క్వింటాలు కాకుండా ఎకరాకు 12 క్వింటాల చొప్పున పత్తిని కొనుగోలు చేయాలని తేమ శాతం 20 వరకు తీసుకోవాలని కోరారు. లేనియెడల రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

## సిసిఐ ఆధ్వర్యంలో స్లాట్ బుకింగ్




**ప్రజాపక్షం/మునుగోడు:** సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతులు పత్తిని అమ్ముకునేందుకు ఈ సంవత్సరం నూతనంగా కిసాన్ యాప్ ద్వారా స్లాబ్ బుకింగ్ చేసుకున్న రైతుల నుండి సీసీ ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ముందుగా స్మార్ట్ ఫోన్ లో రైతులు కిసాన్ యాపును డౌన్లోడ్ చేసుకొని ఆ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రైతులు పత్తిని అమ్ముకుంటున్నారు. స్మార్ట్ ఫోన్ లేని రైతుల కోసం సీసీఐ అధికారులు మండలంలో ఉన్న మూడు పత్తి మిల్లుల వద్ద స్లాట్ బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు స్లాబ్ బుకింగ్ చేస్తూ ఉచిత సేవలను అందిస్తున్నారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు స్లాట్ బుకింగ్ కోసం ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించవద్దని సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద ఫ్లాట్ బుకింగ్ సేవలు కల్పిస్తున్నామని అధికారులు తెలిపారు.

## వరి కోతలకు చైన్ మిషన్లు తెప్పించాలి



**ప్రజాపక్షం/గుండాల;** వరి కోతలు ప్రారంభమైనందున వరి కోతలకై చైన్ విషన్లను తెప్పించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కమిటి సభ్యులు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు వరి పొలాలలో పదును ఆరకపోవడంతో టైర్ మిషన్లు సాగడం లేదని చైన్ మిషన్ల కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఇదే అదునుగా చేసుకొని యాజమానులు, ఏజంట్లు ఏకమై అధిక రేట్లను పెంచడం జరుగుతుందని తక్షణమే రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు చొరవ తీసుకొని చైన్ మిషన్ల యాజమానులతో చర్చించి వరికోతలు పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ వైస్ చైర్మన్ పాండరి, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వెంకటనర్సు, మండల కార్యదర్శి సత్యనారాయణ, ఖలీల్, సిపిఐ నాయకులు సత్యనారాయణ, సైదులు, మొగులాల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందుల్లేకుండా కొనుగోళ్ళు



**ప్రజాపక్షం/గుండాల;** ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల వద్ద నుండి అధికారులు ధాన్యం కొనుగోళ్ళు చేయడం జరుగుతుందని మాజీ కో ఆప్షన్ సభ్యులు దంతురి మల్లయ్య గౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సుద్దాల గ్రామంలోని పిఏసిఎస్ ధాన్యం కొనుగోళు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడుతూ ఇప్పటికే 5005 బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం కొనుగోళ్లు జరుగుతున్నాయని రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కిషన్‌గౌడ్, ఏఈవో నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గుండు సురేష్(27) రోజువారి కూలీ పనుల్లో భాగంగా పొలం నుంచి వరి గడ్డి తోలుకోని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో విద్యుత్ వైర్ గడ్డివాము గల బండికి తగిలి విద్యుదాఘాతం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా వైద్యం అందిస్తున్న సమయంలో మృతిచెందినట్లు వారు తెలిపారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఈ నెల 14 నుండి 20 వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వారం రోజులపాటు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి.అవైస్ ఉర్ రెహ్మాన్ చిస్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.సుధీర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ వారోత్సవాలలో నిర్వహించే కార్యక్రమాలలో ప్రతిరోజు ఒక కార్యక్రమం ఉంటుందని ఇందులో 14వ తేదిన జాతీయ పతాకావిష్కరణతో వారోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాలలో పుస్తక ప్రదర్శన, కవి సమ్మేళనం, ఉపన్యాస పోటీలు, వ్యాసరచన పోటీలు, క్విజ్ పోటీలు, మహిళా దినోత్సవం, నృత్య పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వారోత్సవాలలో భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, పుర ప్రముఖులు, అధికారులు, అనధికారులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు మరియు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం అరూర్ గ్రామం మర్రి ఐలమ్మ నిన్న రాత్రి మరణించినది వీరి కుటుంబం నిరుపేద కుటుంబం అయినందున వారి కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని మాజీ డైరెక్టర్ కసర బోయిన లింగయ్య యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చమ్మయ్య, మాజీ యాదవ సంఘం అధ్యక్షులు ఆవుల స్వామి, మాజీ వార్డు నెంబరు అర్జున్ కసర బోయిన అంజయ్య, మర్రి అంజయ్య, పాక నరసింహ, కసరబోయిన చిన్న నరసింహ, జింకల సాలయ్య, జింకల స్వామి, జింకల మల్లేశం, ఆవుల అంజయ్య, యాట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిసి గురుకులంలో ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు



**ప్రజాపక్షం/నందికొండ:** మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఈనె ల 11 నుండి 13 వరకు పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించిన అండర్ 14, 19 ఉమ్మడి జిల్లా క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి.మొత్తం 16 జట్లు పాల్గొన్న ఈ క్రీడల్లో ఆయా జట్లు భిన్న ఫలితాలను రాబట్టాయి.ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాఠశాల పూర్వ విద్యార్థి గ్లోబల్ హెల్త్ ఎంక్వయిరీ బిజినెస్ ఏషియా పసిఫిక్ అండ్ జపాన్ రీజనల్ మేనేజర్ డాక్టర్ చక్రపాణి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ క్రీడల్లో అండర్ 14 విభాగంలో నాగార్జునసాగర్ గురుకుల పాఠశాలకు చెందిన ఎం చరణ్ వ్యక్తిగతంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా నిలువగా టీం ఓవరాల్ ఛాంపియన్షిప్ గా కూడా నాగార్జునసాగర్ నిలిచింది. అదే విధంగా అండర్ 19 విభాగంలో వ్యక్తిగత ఓవరాల్ ఛాంపియన్షిప్ గా కొల్లి ముంతల పాడు పాఠశాలకు చెందిన శివలింగ స్వామి నిలవగా,టీం ఓవరాల్ ఛాంపియన్షిప్‌గా మునుగోడు నిలిచింది. ఇక మార్చ్ ఫాస్ట్ అండర్ 19 విభాగంలో నాగార్జునసాగర్ జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకోగా రెండవ స్థానంలో నాగారం జట్టు నిలిచింది. డిస్ ప్లే అండర్ 14 విభాగంలో నాగార్జునసాగర్ జట్టు మొదటి స్థానంలో నిలవగా మూసి జట్టు రెండవ స్థానం తో సరిపెట్టుకుంది. ఈ కార్యక్రమంలో మునుగోడు పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూదనా చారి నితీష్, ఆంజనేయులు, మహేష్, ఏటిపి సంతోష్, డిప్యూటీ వార్డెన్ అజయ్ చంద్ర,పాఠశాల ఉపాధ్యాయులు,కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## విఓఎల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/దేవరకొండ;** వివోఏల సమస్యలను పరిష్కరించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పిడి శేఖర్‌రెడ్డికి గురువారం జిల్లాలో ఉన్న అన్ని మండలాల వైవోఏలు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వివోఏల నల్గొండ జిల్లా జేఏసి అధ్యక్షులు శరత్‌కుమార్ మాట్లాడుతూ వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నల్గొండ జిల్లాలో ప్రతి బుధవారం రివ్యూ మీటింగ్‌ల పేరుతో నెలకు నాలుగు నుండి ఐదు సార్లు మండల కేంద్రానికి వివోఏలు హాజరుకావాలని అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. చాలిచాలని గౌరవ వేతనం రూ. 5వేలతో కుటుంబ పోషణ భారంగా మారిందని, పని భారం, పని ఒత్తిడి రోజు రోజుకు పెరిగిపోయిందని, రోజురోజుకు వివిధ యాప్‌లు, ఆన్‌లైన్‌లు, వివిద సర్వేల పేరుతో పై అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని పిడి దృష్టికి తీసుకెళ్ళారు. సానుకూలంగా స్పందించిన పిడి త్వరలోనే వివోఏల సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 58 జీవోను వెంటనే రద్దు చేయాలని, అర్హులైన వివోఏలకు సిసిలుగా పదోన్నతి కల్పించాలని, వివోఏల వ్యక్తిగత ఖాతాల్లో నేరుగా వేతనాలు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానికంగా జిల్లాల్లో ఉన్న అధికారులు కొన్ని మండలాలలో వివోఏలను ఒత్తిడికి గురిచేసి మానసికంగా ఇబ్బంది పెడుతున్నారని ఆయన అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే త్వరలోనే భారీ ఎత్తున ఆందోళనలు, నిరసనలు చేస్తామని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా జేఏసి గౌరవ అధ్యక్షురాలు లక్ష్మీ కడతాల, ప్రధాన కార్యదర్శి అహల్య, కోశాధికారి సువార్త, జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య, జిల్లా కమిటి సభ్యులు రాణి, చంద్రకళ, వివిధ మండలాల నుండి వచ్చిన మండల అధ్యక్షులు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/మాడ్గులపల్లి :** ఆయిల్ పామ్ సాగుకు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్, అదేవిధంగా మైంటెనెన్సు సబ్సిడీ ఇస్తున్నట్టు మిర్యాలగూడ డివిజన్ ఉద్యానవన శాఖధికారి నసీమా మెహ్రిన్ తెలిపారు. బుధవారం మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పాక్స్) ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై తోపుచర్ల గ్రామ పంచాయతీ భవనంలో ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో భాగంగానే ఉద్యాన శాఖలో ఆయిల్ పామ్ సాగు కు రైతులకు మొక్కలు మరియు డ్రిప్ అలాగే మెయింటైన్ సబ్సిడీ ప్రభుత్వం ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. మొక్కల పెంపకం నిర్వహణ ఎరువులు వాడకం అలాగే గెలలు కాసిన తర్వాత కలెక్షన్స్ సెంటర్స్ ఉంటాయని, ఆయిల్ పామ్ సాగు చేసే రైతు అధిక లాభాలు అందుకునే అవకాశం ఉందని ఉద్యాన శాఖ అధికారి నసీమా పేర్కొన్నారు. కార్యక్రమంలో (పాక్స్) సీఈఓ రవీందర్ హార్టికల్చర్ విస్తరణ అధికారి జనార్ధన్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, సంఘం పరిధి లోనీ రైతులు పాల్గొన్నారు.

## 13 నుండి 15 వరకు సిపిఐ(ఎం) గ్రామీణ సర్వే

**ప్రజాపక్షం/వలిగొండ :** సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ప్రజల ఆర్థిక సామాజిక, విద్యా,వైద్య అంశాలపై ఈనెల 13 నుండి 15 వరకు జరుగు గ్రామీణ సర్వేలకు ప్రజలు సహకరించి జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి కోరారు. గురువారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో గ్రామీణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సిపిఎం జిల్లా కమిటీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల యొక్క ఆర్థిక మరియు సామాజిక విద్యా వైద్యం వ్యవసాయం ఉపాధి లాంటి అనేక సమస్యలపై సర్వే నిర్వహించాలని పిలుపునిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి మారబోయిన నరసింహ, సహాయ కార్యదర్శి వేముల నాగరాజు, సీనియర్ నాయకులు దొడ్డి బిక్షపతి, నాయకులు కొమ్మిడి సత్తిరెడ్డి, వడ్లకొండ శంకరయ్య పాల్గొన్నారు.



## బుద్ధవనంకు ప్రాధాన్యత

**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనం అద్భుత నిర్మాణం అని గుజరాత్ బిజెపి పార్లమెంట్ రాజ్యసభ సభ్యులు కేసరిదేవ్ సిన్హా ఝాల అన్నారు. బుధవారం రాత్రి నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ చరిత వనములోని బుద్ధుని పాదాల వద్ద వందనం సమర్పించారు. అనంతరం మహాస్థూపం సమావేశం మందిరంలోని బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు.వీరికి బుద్ధవనం ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర బుద్ధవనం విశేషాలను,వివరాలను తెలియచేసి బుద్ధవనం కండువాలతో సన్మానం చేసి బుద్ధవనం బ్రోచర్లను అందజేశారు. ఆయ్యనతోపాటు నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, యువమోర్చా పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ ధ్వజస్తంభ మహోత్సవం



**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండలం పరిధిలోని యల్లాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి వారి ఆలయ విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ అయ్యప్ప స్వామి మహోత్సవాన్ని సాంప్రదాయ బద్ధంగా ప్రసాద్ వేద పండితుల మంత్రోచరణాల మధ్యన నిర్వహించారు.మహోత్సవానికి ఆలయ ధర్మకర్త గోవిందు గురుస్వామి,విగ్రహ దాతలు ఆవుల సాయిలు,మోహన్ గురుస్వామి లు అందజేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల ఆహ్వానమేరకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బూసిరెడ్డి పాండురంగా రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ఎడవెల్లి దిలీప్ రెడ్డి,ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి అర్చకులచే తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం చైర్మన్ చేతుల మీదగా మహా అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు,మహిళలచే కోలాట వృత్యాలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు, భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణపై అవగాహన

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు సంభవించి ఒక్క ప్రాణం కూడా పోవద్దనే ఉద్ధేశంతో గురువారం పోలీసు ప్రజాభరోసా కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ వద్ద సూర్యాపేట ట్రాఫిక్ పోలీసులు, పట్టణ పోలీసులు, పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు సంబవించకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలను పోలీసు కళాబృందం సాంస్కృతిక పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోతే కుటుంబం రోడ్డున పడుతుందని చైతన్యపరిచారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ రోజురోజుకు పట్టణంలో పెరుగుతున్న రద్దీకనుగుణంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించాలని ఇతరులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలను జాగ్రత్తగా నడుపాలని సూచించారు.



# బిసిలకు 42శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది







**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు గురువారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్ష చేశారు. ఈ దీక్షకు అఖిలపక్ష పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దీక్షను ఉద్దేశించి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, మహేష్‌గౌడ్, సందెనబోయిన జయమ్మ, బంటు కవిత, జానపాటి రవి, రాజు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బంటు గిరి, నాయకులు కొమ్ము శ్రీనివాస్, ఎండి.షోయబ్, పొదిలి శ్రీనివాస్, సయ్యద్ ఫారూఖ్, గాజుల శ్రీనివాస్, చిలుకూరి బాలు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విద్యా, ఉద్యోగ, ఉపాధి ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా బీసీ జేఏసీకి మద్దతునిస్తూ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చేసిన తీర్మాణాన్ని కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా బీసీలకు అన్యాయం చేస్తున్న వైనాన్ని రాష్ట్రంలోని ప్రజలందరు గమనించాలని ఓ పక్క దేశంలో ఉగ్రవాదం పేట్రేగిపోతుంటే, కేంద్ర హోంశాఖ మంత్రి 2026 మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని రూపుమాపుతామని తేదీలు ప్రకటిస్తున్నారు కాని దేశంలో ఉగ్రవాదాన్ని రూపుమాపడానికి తేదీలు ఎందుకు నిర్ణయించడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కన్వీనర్ జాజుల లింగంగౌడ్, వెంకటేష్‌గౌడ్, బంటు కవిత, చిలకరాజు శ్రీను, కొమ్మరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** బిసిల రిజర్వేషన్ల కొరకు ఐక్యంగా పోరాటం చేయవల్సిన అవసరం ఉందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పెద్దిరెడ్డి రాజా తెలిపారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో రాష్ట్ర బిసి జెఏసి పిలుపు మేరకు బిసి ధర్మదీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి జెఏసి అధ్యక్షులు చలమల్ల నరసింహా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, నేరేళ్ల మధు గౌడ్, బొమ్మగాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలో42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వలిగొండ మండల కేంద్రంలో గురువారం బీసీ సంఘం జిల్లా నాయకుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో ధర్మ పోరాట దీక్షను చేపట్టారు. ఈ దీక్షా శిబిరానికి అఖిలపక్ష పార్టీలు, వివిధ కుల సంఘాల సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చొరవ తీసుకుని రాజ్యాంగబద్ధంగా బీసీలకు విద్య,ఉద్యోగ,రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ చైర్మన్ చక్రహరి రామరాజు డిమాండ్ చేశారు.తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు గురువారం పట్టణంలోని ఎన్‌జి కళాశాల సమీపంలో ఏర్పాటుచేసిన బీసీ ధర్మ పోరాట దీక్షను ప్రారంభించారు. రామరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, ఢిల్లీపై ఒత్తిడి తెచ్చే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తండు సైదులు గౌడ్, సుంకరి మల్లేష్ గౌడ్, పిల్లి రామరాజు యాదవ్, బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ శంకర్ ముదిరాజ్, కోఆర్డినేటర్ నేలపట్ల సత్యనారాయణ,కో చైర్మన్లు కాసోజు విశ్వనాథం, నకిరేకంటి కాశయ్య గౌడ్, రాములు, జివాది ఇంద్రయ్య, పసుపులేటి సీతారాములు, గోకీ కార్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సిపి(ఐ)ఎం గ్రామీణ ఆర్థిక సామాజిక సర్వే

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం లక్ష్మీ దేవికాల్వ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సామాజిక కుటుంబ సర్వే సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి యం.డి జహంగీర్ మాట్లాడుతూ గ్రామాల్లో పాలక వర్గం లేక సుమారు 10 నెలలు గడుస్తున్నా కూడా అధికార పార్టీ మాత్రం స్పెషల్ ఆఫీసర్ పాలన కొనసాగిస్తున్నది సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అదే విధంగా గ్రామాల్లో దళితులు సేద్యం చేసుకుంటున్న 429 సర్వే నంబర్‌లో ఉన్న భూమిని దళితులకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విదంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీపీఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, గ్రామశాఖ కార్యదర్శి బండి నర్సింహాస్వామి, ఆకుల సోంమల్లు, మామిడ్ల నర్సయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు గిరిజన మ్యూజియం సందర్శించేలా చూడాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆదివాసి గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కాపాడేందుకు, వాటి ని చిరకాలం గుర్తుంచుకునే విధంగా ఏర్పాటు చేసుకుని గిరిజన మ్యూజియాన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు సందర్శించే విధంగా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. గురువారం తన ఛాంబ ర్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నిర్వాహకులతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిఓ వారికి కొన్ని సూచనలు చేశారు. గిరిజన సంప్రదాయ వస్తువులు, కళాకండాలు, పాత కాలపు వస్తువులు గిరిజన మ్యూజయంలో పొందుపరచడం జరిగిందన్నారు.

## విధులకు ఆటంకం కలగకుండా ట్రైనింగ్



**ప్రజాపక్షం/పాల్వంచ :** అధికారుల విధులకు ఆటంకం కలగకుండానే తన ట్రైనింగ్‌ను పూర్తి చేసుకొంటానని ట్రైనీ ఖలెక్టర్ సౌరభ్‌శర్మ అన్నారు. ట్రైనింగ్‌లో భాగంగా గురువారం పాల్వంచ తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొన్నారు. ఈ సంధర్భంగా తహశీల్దార్ దారా ప్రసాద్‌ను రెవిన్యూశాఖ సంభందించిన విషయాలను అడిగి తెలుసుకొన్నారు.వోల్టా, అసైన్‌మెంట్ భూములు, ఎంక్రోచ్‌మెంట్, ఎలాటిఆర్, బైండోవర్ చట్టాలపై తహశీల్దార్ అవగాహన కల్పించారు.

## బిసి ఒక్క రోజు దీక్ష విరమణ



**ప్రజాపక్షం/మణుగూరు:** బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు మణుగూరులో గురువారం అంబేద్కర్ సెంటర్‌లో బీసీల ధర్మ పోరా ట దీక్ష ఒకరోజు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ హాజరై సంపూర్ణ సంఘీభావాన్ని మద్ద తు ప్రకటించారు. సాయంత్రం సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్ఘ్యాల సుధాకర్, బీసీ సంఘం నాయకులు వలసాల వెంకట రామారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటియుసి మండల కోశాధికారి కొత్తపల్లి సీతారాములు, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సోమేశ్వర గౌడ్, బీసీ సంఘం జిల్లా నాయకులు పెనుగొండ సాంబ తదితరులు బీసీ సంఘాల నాయకుల కు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

## చర్ల నుండి రాజమండ్రి నూతన ఆర్‌టిసి సర్వీసు ప్రారంభం



**ప్రజాపక్షం/భద్రాచలం :** చర్ల నుండి రాజమమండ్రి వరకు టిఎస్ ఆర్‌టిసి భద్రాచలం డిపో నూతన సర్వీసును గురువారం నుండి ప్రారంభించింది. ఈ సర్వీకును స్థానిక ఎంవిఐ వెంకటపుల్లయ్య లాంఛనంగా ప్రారంభించారు. చర్ల నుండి సాయంత్రం 4.40 గం.లకు బయలుదేరి భద్రాచలం,కుక్కునూరు, అశ్వారావుపేట మీదుగా రాత్రి 10.30 గం.లకు రాజమండ్రి చేరుకుంటుందని డిపో మేనేజర్ జంగయ్య తెలిపారు. ఈ సర్వీసును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా కార్తీక మాసం చివరి వారమైన 16వ తేది ఆదివారం రాత్రి 8 గం.లకు పంచారామ క్షేత్రాల బస్సు బయలు దేరుతుందని, దీనిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ఇల్లందు:** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ప్రదర్శన జయప్రదం చేయాలని కోరుతూ గడపగపడకు సిపిఐ కార్యక్రమం గురువారం మండలంలో నిర్వహించారు. ఇందులో భాగంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య ఆధ్వర్యంలో సభ విజయవంతం కోసం నిధుల సమీకరణ చేశారు. 21 ఏరియాలోని రవి ఫెర్టిలైజర్ షాప్ యజమాని 10వేల రూపాయలు సిపిఐ సభ విజయవంతం కోసం విరాళం ఇచ్చారు. తర్వాత ఆ ప్రాంతంలోని కార్యకర్తలను పార్టీ సానుభూతిపరులను కలిసి డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిర్గ సభకు రైతులు, వ్యవసాయ కూలీలు, చేతి వృత్తుల వాళ్ళు, మహిళలు, యువకులు, విద్యార్థులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బంధం నాగయ్య, ఇల్లందు మండల పట్టణ కార్యదర్శులు బొప్పిశెట్టి సత్యనారాయణ, బాస శ్రీనివాస్, సిపిఐ నాయకులు మంచాల వెంకటేశ్వర్లు, ఆలెం రాఘవేంద్రరావు, గుగులోత్ కృష్ణ, గుడిపల్లి భాస్కర్, తాండ్ర లక్ష్మీ నారాయణ, వలి, ఖాసీం, జక్కలు కనకయ్య, కోటిలింగం, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను మోసం చేస్తున్న దళారులపై చర్యలు తక్షణమే తీసుకోవాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** పత్తి రైతులను మోసం చేస్తున్న దళారి వ్యాపారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్ధార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తహసీల్ధార్ భగవాన్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాంతాల నుండి దళారులు రైతుల వద్దకు వచ్చి తడిసిన పత్తి అంటూ అతి తక్కువ 3000 రూపాయలకు తీసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. అమాయకమైన ఆదివాసి, గిరిజన పేద రైతులను దళార్లు, వడ్డీ వ్యాపారులు తక్కువ ధరలకు పంటలు కొనుగోలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, బైరు ప్రసాద్, గడ్డం వెంకటేశ్వర్లు, తేజావత్ జగ్గు, వర్షా కన్నయ్య, బొడ్డు కృష్ణ, కణితి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల జీవనోపాధులను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## -పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/ తిరుయమలాపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం పేదల జీవనోపాధులను మెరుగుపర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయి పేదల సంక్షేమానికి ఉపయోపడేలా ప్రణాళిక బద్ధంగా సంక్షేమ పథకాలను రూపొందించి పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని పాలేరు శాసనసభ్యులు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో సిసి రోడ్లు, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం తిరుమలాయపాలెం కేజీవిబి పాఠశాల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 370 ఇండ్లు మంజూరు కాగా ఇప్పటికే పూర్తి కావస్తున్నాయని, ఇళ్లు నిర్మాణానికి కావాల్సిన నగదును లబ్ధిదారుల ఖాతాలో ప్రతి సోమవారం జమ చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో రెండో విడత ఇందిరరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, మూడో విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పత్తి రైతులు మోసపోవద్దని ఉద్దేశ్యంతో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని వరి రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ఐకెపి సొసైటీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, పొదుపు సంఘాలకు పావలా వడ్డీ రుణాలు పొదుపు సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసేందుకు చిరువ్యాపారాలు ప్రారంభించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇప్పటికే మండలంలో అంతర్గత సిసి రోడ్లు, ప్రధాన గ్రామాలకు బిటి రోడ్లు, అంతర్ జిల్లా రోడ్లు ప్రారంభించామని, గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాలు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, రానున్నరోజుల్లో సీతారామ ప్రాజెక్టు ద్వారా కృష్ణ ఆయకట్టుకు కూడా గోదావరి నీళ్లు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, పాలేరు డివిజన్ స్పెషలాఫీసర్ రమేష్, మండల స్పెషలాఫీసర్ పుల్లయ్య, తహాశీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడిఓ ఎస్కే సిలార్‌సాహెబ్, ఎంపిఓ ప్రభాకర్, పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపిపిలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నరేష్‌గౌడ్, ఓరా వెంకటేశ్వర్లు, పొట్ల కిరణ్, తాటికొండ కిరణ్, సిరిగద్దె ఉపేందర్, గోళ్ల లింగయ్య, గుగ్గిల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు నాణ్యత వారోత్సవాలు 2025 ప్రారంభం

**ప్రజాపక్షం/ఇల్లందు:** ఇల్లందు ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో గురువారం బొగ్గు నాణ్యత వారోత్సవాలను ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య నాణ్యత పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి, రవాణా అన్ని రంగాలలో కొత్త రికార్డులు సృష్టిస్తూ ముందుకు సాగుతుందని, దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన మన సింగరేణి దేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన మన సింగరేణి దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకున్నదని, అయితే ప్రస్తుత పోటీ మార్కెట్‌లో ఇతర బొగ్గు సంస్థలకు ధీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలు మరితంగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఏ సంస్థకైనా దాని మనుగడను, పురోభివృద్ధి ఆ సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలతో పాటు ఉత్పత్తి అయిన వస్తూ నాణ్యతపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అంతే కాకుండా నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా తక్కువ ధరకే విద్యుత్ ఉత్పాదక సాధ్యమై తద్వారా వినియోగదారులకు ఆర్థిక భారం తగ్గి లబ్ది చేకూరుతుందని తెలిపారు. అదే విధంగా బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా ఇల్లందు ఏరియాలోని జెకె ఉపరితల గని నందు కోయగూడెం ఉపరితల గని నందు బొగ్గు నాణ్యత వారోత్సవాలు ప్రారంభించి అందరు అధికారులు, ఉద్యోగులచే నాణ్యత ప్రమాణ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో యస్వోటు జిఎం రామస్వామి, ఏజిఎం(ఐఈడి) గిరిధర్, ప్రభాకర్ రావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డిజిఎం(పర్సనల్) అజ్మీర తుకారం, డిజియం(సివిల్)రవి కుమార్, ఏరియా బొగ్గు నాణ్యతాధికారి రామదాసు, ఇతర అధికారులు, దిలీప్ కుమార్, రామమూర్తి, అంజిరెడ్డి, శివ వీర కుమార్, సుధాకర్, నాగేశ్వరరావు, శ్యాం ప్రసాద్, అజయ్, అధికారుల సంఘం అధ్యక్షులు ఏజి శివ ప్రసాద్, గుర్తింపు సంఘం నుండి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/వైరాః** ప్రతి విద్యార్థి చదువుతో పాటు కనీసం ఓ ఇండోర్, ఔట్‌డోర్ గేమ్స్‌లో సత్తా చాటాలని మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాల ప్రత్యేక కార్యదర్శి(స్పెషల్ సెక్రటరీ టు గవర్నమెంట్ వెల్ఫేర్ అండ్ డవలప్‌మెంట్) బడుగు సైదులు అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బిసి గురుకుల విద్యాసంస్థల డిస్ట్రిక్ట్ లెవెల్ స్పోర్ట్స్ గేమ్స మీట్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ చదువులోనే కాదు ఆటల్లోను విద్యార్థులు రాణించాలని పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో సత్తా చాటిన విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని, రాష్ట్రస్థాయిలోను రాణించిన విద్యార్థులను జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ప్రతి ఏడాది తరహాలోనే ఈ అకాడమిక్ ఇయర్‌లోను ఉత్తీర్ణత శాతంలో బాలికలు పైచేయి సాధించాలన్నారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. పాల్గొన్న ప్రతి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ నెల15 నుంచి 25 వరకు జిల్లాస్థాయిలో సాంస్కృతిక, సాహిత్య, వ్యాసరచన, చిత్రలేఖనం వంటి తదితర పోటీలను కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థులు వచ్చే నెల రాష్ట్రస్థాయిలో నిర్వహించే కల్చరల్ కార్నివాల్‌లో పాల్గొంటారని తెలిపారు. రెబ్బవరంలోని ముసలిమడుగు స్కూల్ వేదికగా బాలికల స్పోర్ట్స్ అండ్ గేమ్స మీట్ ముగింపు కార్యక్రమం, వనం వారి కృష్ణాపురంలోని బోనకల్ జూనియర్ కాలేజీలో జరిగిన బాలుర స్పోర్ట్స్ అండ్ గేమ్స మీట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సివో, చింతమల్ల రాంబాబు, ఖమ్మం జిల్లా డిసివో ఎం.సుష్మ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసివో వి.బ్యూలా, రాణి, జ్యోతి, ముసలిమడుగు ప్రిన్సిపాల్ కె.రాధిక, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. బాలికల్లో అండర్ 14 విభాగంలో ఓవరాల్ చాంపియన్‌గా ముసలిమడుగు గర్ల్స్ స్కూల్ నిలిచింది. వ్యక్తిగత చాంపియన్‌షిప్(ఇండివిద్యుల్ చాంపియన్‌షిప్)ను వైరా గర్ల్స్ స్కూల్ విద్యార్థిని వి.భాను తేజ తెలుచుకుంది. అండర్ 19 విభాగంలో ఓవరాల్ చాంపియన్‌గా లంకపల్లి జూనియర్ కాలేజి, వ్యక్తిగత చాంపియన్‌షిప్‌ను సత్తుపల్లి జూనియర్ కాలేజికి చెందిన విద్యార్థిని ఎన్.మాధురి విజేతలుగా నిలిచారు. బాలురల్లో అండర్ 14 విభాగంలో ఓవరాల్ చాపింయన్‌గా కూసుమంచి స్కూల్ నిలిచింది. వ్యక్తిగత చాంపియన్‌షిప్(ఇండివిద్యుల్ చాంపియన్‌షిప్)ను కూసుమంచి స్కూల్ విద్యార్థి కె.యశ్వంత్ గెలుచుకున్నాడు. అండర్ 19 విభాగంలో ఓవరాల్ చాఇంపియన్‌గా రఘునాధపాలెం, వ్యక్తిగత చాంపియన్‌షిప్‌ను రఘునాధపాలెం విద్యార్థి ఆర్.రామ్‌కిషోర్ విజేతలుగా నిలిచారు. మొత్తంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యాసంస్థల నుంచి డిస్ట్రిక్ట్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో 520 మంది బాలురు, 520 మంది బాలికలు పోటీల్లో పాల్గొన్నారు. కాగా ఈ నెల6 నుంచి 8వ తేది వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో జరిగిన అండర్ 17 విభాగంలో కూసుమంచి బాయ్స్ స్కూల్ ముసలిమడుగు గర్ల్స్ స్కూల్ ఓవరాల్ చాంపియన్‌గా నిలిచాయి.




# జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు

## -అనుమానిత వ్యక్తుల వివరాలు సేకరణ



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** నేరాల నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యాకలాపాలను కట్టుదిట్టం చేసేందుకు పోలీసు కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తాంగా అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో స్థానిక ఎస్‌హెచ్‌ఓలు, సిబ్బంది విస్తృత తనిఖీలు చేపట్టారు. విజబుల్ పోలీసింగ్‌ను పట్టిష్టంగా అమలు చేస్తేనే నేరాలు నియంత్రించవచ్చనే నేపధ్యంలో తనిఖీలు చేపడుతున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఆర్థరాత్రి రోడ్లపై తిరుగుతున్న వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేసి వారిని విచారించి అనుమానితుల వివరాలు సేకరిస్తున్నారు. వారిపై సిటి పోలీస్‌యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. అదేవిధంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా గంజాయి, రేషన్ బియ్యం, ఇసుక వంటి అక్రమ రవాణాతో పాటు పాత నేరస్తుల కదలికను కట్టడిచేసేలా జిల్లా పోలీసు యంత్రాంగం వాహనాల తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. ప్రధాన రహదారులతో పాటు రద్దీ ప్రాంతాలు, రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లలో జోరుగా సోదాలు చేస్తున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# క్రషర్‌లలో అక్రమాలకు చెక్

## - సిసి కెమెరాలతో కార్యాలయానికి అనుసంధానం




**ప్రజాపక్షం/పాల్వంచ :** క్వారీ క్రషర్ మిల్లులలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. తప్పుడు లెక్కలతో ప్రభుత్వాన్ని బురిడీ కొట్టించి చెల్లించాల్సిన రాయల్టీని కట్టకుండా పెద్దమొత్తంలో ఎగవేతకు పాల్పడతున్న వారిపై పంజా విసరటానికి, ఆదాయాన్ని పెంచుకోవటానికి నూతన విధానాలను రూపొందించింది. డిసెంబర్ మొదటి తేదీ నుండి అమల్లోకి రానున్నాయి. జిల్లాలోని క్రషర్ మిల్లులలో సిసి టీవి, ఏపిఎన్ఆర్ కెమెరాలను ఏర్పాటు చేసుకొని జిల్లా కార్యాలయానికి అనుసంధానం చేయాలి. క్రషర్‌లలో సిసి కెమెరాలు,వాహనాలకు సంభందించిన వివరాలు, క్యాప్చర్ చేసే కెమెరాలను అమర్చుకోవాలని సూచించారు.వీటిని జిల్లా కేంద్ర మైనింగ్ ఏడి అధికారుల మొబైల్ ఫోన్‌లకు అనుసంధానించాలని ఆదేశించారు. ప్రతీ నెలా 10వ, తేదీలోపు రాయల్టి చెల్లించాలన్నారు. లేనిచో కఠిన చర్యలు తీసుకోనున్నామని హెచ్చరించారు. కావునా క్రషర్ మిల్లు యాజమాన్యాలు ప్రభుత్వ నిభంధనల మేరకు క్రషర్ నిర్వహించాలని సూచించారు.

# 13 ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి

**ప్రజాపక్షం/పాల్వంచ :** నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో ఎంఆర్‌సి స్టాఫ్ ఉద్యోగులను తొలగిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు. ఆసంఘం రాష్ట్ర కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగాగురువారం భోజన విరామ సమయంలో మండల విద్యా వనరుల కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా తప్పులపై సరైన విచారణ కొనసాగించి బాద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఏకపక్షంగా ఉద్యోగులను తొలగించటం సరైంది కాదన్నారు.వెంటనే ఉత్తర్వులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్రశిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు భట్టు చందు, అర్జున్, ఐఈఆర్పి దుర్గ, అనిత, సిఆర్‌పిలు ప్రభాకర్, గంగరాజు, కిషన్, శ్రీనివాస్,మెసేంజర్ ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# బర్ల వెంకటేశ్వర్లు సేవలు అభినందనీయం

## -ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్




**ప్రజాపక్షం/బూర్గంపాడు :** లక్ష్మీపురంలో గల ఫిమాకెం ఇండియా లిమిలెడ్ ఫ్యాక్టరీ నందు గత 27 సంవత్సరాలుగా కార్మికునిగా బర్ల వెంకటేశ్వర్లు అందించిన సేవలు అభినందనీయమని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ అన్నారు. గురువారం లక్ష్మీపురం గ్రామంలోని ఫిమాకెం ఇండియా లిమిటెడ్ నందు గత 27 సంవత్సరాలుగా కార్మికుడిగా, నేడు హై స్కిడ్ కార్మికుడిగా పని చేసిన బర్ల వెంకటేశ్వర్లు రిటైర్మెంట్ వేడుకలను కార్మికుల సమక్షంలో ఫ్యాకర్టీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999 ఫిబ్రవరి నుంచి కార్మికుడిగా విధులలో చేరి, కార్మికుల కొరకై అందరినీ కలుపుకొని ఫ్యాక్టరీలో ఏఐటియుసి యూనియన్‌ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. సమిష్టి నిర్ణయాలతో యూనియన్ బాగోగులను చూసి నేడు హై స్కిల్ కార్మికుడిగా అంచలంచలు ఎదిగి, ఫ్యాక్టరీ ఎదుగుదలలో తన వంతు కృషి చేసి నేడు రిటైర్డ్ అవుతున్న బర్ల వెంకటేశ్వర్లుకు కార్మికులు అంతా సంతోషంగా పదవీ విరమణ వీడ్కోలు తెలపడం హర్షనీయమని అన్నారు. అనంతరం ఫిమాకెం ఇండియా లిమిటెడ్ జీఎం రఘు మాట్లాడుతూ కార్మికులకు సేవలను అందించడంతో బర్ల వెంకటేశ్వర్లు ఎప్పుడు ముందు ఉండేవారని తెలిపారు. తన పదవి విరమణ జీవితం కుటుంబంతో సంతోషంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా నాయకులు మల్లికార్జున్, గడ్డం వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి సబ్కా నాగేశ్వరరావు, పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారాంరెడ్డి, సుబ్బారెడ్డి, నాగరాజ్, తోకల శ్రీను, యూనియన్ నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, అప్పారావు, చందర్ రావు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.